ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 27 జులై , 2026 | పేజీలు : 05

# సమస్య మాది కాదు..

## అధికారుల బాధ్యతరాహిత్య సమాధానాలు

## బలిపశువుగా మారుతున్న సామాన్య ప్రయాణికులు



**ప్రజాపక్షం/మేళ్లచెరువు :** స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో రహదారిపై ఏర్పడిన ప్రమాదకర గుంత సమస్యపై అధికారుల తీరు తుమ్మితే ఊడిపోయే ముక్కు చందంగా తయారైంది. రోడ్డుపై మృత్యుపాషంలా దాగి ఉన్న ఈ గుంతను పూడ్చాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు మొరపెట్టుకుంటే..! ప్రభుత్వ శాఖల మధ్య నెలకొన్న సమన్వయలోపం ప్రయాణికులకు శాపంగా మారింది.

**బాధ్యత మాది కాదు... అధికారుల వింత వివరణ..** ఈ సమస్యపై ప్రతినిధిగా సంబంధిత అధికారులను వివరణ కోరగా వారి నుండి అత్యంత నిర్లక్ష్య పూరితమైన సమాధానాలు రావడం గమనార్హం. ఈ సమస్యను మా పరిధిలోకి రాదు. గతంలో మేము పనులు చేసిన మాట వాస్తవం దీని నిర్వహణ బాధ్యత సంబంధిత శాఖల వారిని అడగండి అంటూ ఒకరిపై ఒకరు నెపం నెట్టేస్తూ చేతులు దులుపుకుంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారు.

**ప్రాణాలు పోయాక స్పందిస్తారా..! స్థానికుల ఆగ్రహం..** అధికారులు అవలంభిస్తున్న ఈ ఉదాసీన వైఖరిపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ శాఖ పనులు చేస్తే మాకేంటి..? మాకు కావాల్సింది రోడ్డుపై గుంతలు పూడ్చటం గతంలో పనులు చేసిన వాళ్లకు బాధ్యత లేదా.? రేపే ఏదైనా నష్టం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు. అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**అధికారులు స్పందించాలి...** సమస్యలు జఠిలమవు

తరువాయి 2లో...

# అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ప్రజా- పక్షం/- బొమ్మల రామారం :** మండలంలోని మైలారం మాజీ సర్పంచ్ వడ్లకొండ ఆనంద్ చారి కూతురు డాక్టర్ వడ్లకొండ దీక్షిత అకాల మరణం చెందడంతో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆమె స్వగ్రామంలో జరిగే అంత్యక్రియలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భాస్కర్ అకస్మాత్తుగా మరణించడంతో భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఆర్థికసాయం చేశారు. కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు పరామర్శించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, సింగల్ విండో చైర్మన్ మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నందరాజు గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి కవిత వెంకటేష్ గౌడ్, మహిళా అధ్యక్షులు కళ, పుష్పరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్ యాదవ్, సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు సింగల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.





# సామ్య తండాలో వైభవంగా తీజ్ వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

ప్రజాపక్షం/మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలం సామ్య తండాలో నిర్వహించిన గిరిజనుల సంప్రదాయ తీజ్ పండుగ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణ ధరించి పాటలు, నృత్యాలతో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించగా, ఆ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తీజ్ పండుగ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీకగా నిలిచే విశిష్టమైన ఉత్సవమని కొనియాడారు. ప్రకృతిని ఆరాధిస్తూ, కుటుంబ సౌభాగ్యంతో పాటు సమాజ శ్రేయస్సును కోరుకుంటూ గిరిజన మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం గిరిజన మహిళలకు, తండా ప్రజలకు తీజ్ ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారి ఆనందోత్సవాల్లో పాలుపంచుకున్నారు. ఈ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, గిరిజన సంఘాల బాధ్యులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల వెంకట్ రెడ్డికి నేషనల్ ఉత్తమ సర్పంచ్ 2026 అవార్డు




# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

## మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా



## సమస్య మాది కాదు..

(మొదటి పేజీ తరువాయి)

తున్న కాని అధికారులు స్పందించకపోవడం దారుణమని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని శాఖల మధ్య ఉన్న ఈ పంచాయతీని పక్కనపెట్టి యుద్ధప్రాతిపదికన ఈ గుంతలను మరమ్మతులు చేయాలని స్థానికులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సరస్వతి స్కూల్ ఆవరణలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం, అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వర్షపాతం తగ్గుతోందని, పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో గ్రీన్‌క్లబ్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ముప్పారపు నరేందర్, డాక్టర్ తోట కిరణ్, మీలా మహదేవ్, ఉప్పల శ్రవణ్, వందనపు శ్రీదేవి, ముప్పారపు నాగేశ్వరరావు, దేవరశెట్టి నాగరాజు, స్కూల్ కరస్పాండెంట్ పర్వతం శ్రీధర్ పాల్గొన్నారు.

## భక్తులకు మంచినీటి సదుపాయం



**ప్రజాపక్షం/నాంపల్లి :** మండలంలోని చినరాయిణీ కొండ పర్వత శిఖరం పై స్వయంభుగా వెలసిన మహిషాసుర మర్దిని శివాలయంలో తొలి ఏకాదశి వేడుకల సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ కోరికలు తీర్చుకోవడానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు మంచినీటి దప్పికను తీర్చడానికి కొండ కింది భాగంలో చిట్టెంపహడ్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు గడ్డం మధు, కోరే ప్రేమలీల సత్యనారాయణ దంపతులు,బుష్పాక లక్ష్మయ్య ప్రమీల దంపతులు, బోయపల్లి యాదమ్మ సైదులు దంపతులు పరిశుద్ధమైన నీటిని పంపిణీ చేసి భక్తుల దప్పిక తీర్చారు. గ్రామ పంచాయతీకి చెందిన వార్డ్ మెంబర్లు భక్తుల సౌకర్యం కోసం వారి దప్పికను తీర్చడానికి పరిశుభ్రమైన మంచినీటిని అందించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జీవామృతం తయారీ

**ప్రజాపక్షం/చండూరు :** 200లీటర్ల నీటిలో 10కిలోల దేశీ ఆవు పేడ ,10లీటర్ల ఆవు మూత్రం, 2కిలోల బెల్లం ,2కిలోల పప్పు పిండి, ఒక గుప్పెడు గట్టు మట్టి కలుపుకొని మిశ్రమం చేయాలని మండల వ్యవసాయ అధికారి మల్లేశం తెలిపారు. ఈ మిశ్రమాన్ని నీడలో 4 రోజులు ఉంచి రోజుకు 3 సార్లు కర్రతో కలపాలని సూచించారు. అట్ల తయారైన జీవామృతాన్ని పంటకు నీటి ద్వార లేదా పిచికారి రూపంలో వాడుకోవచ్చునని వ్యవసాధికారి మల్లేశం రైతులకు సూచన చేశారు.

# కొప్పుల వెంకట్ రెడ్డికి నేషనల్ ఉత్తమ సర్పంచ్ 2026 అవార్డు

### సేవలను గుర్తించి అవార్డు అందజేసిన బహుజన సాహితీ అకాడమీ సంస్థ

**ప్రజాపక్షం/మోటకొండూర్:** తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కొండాపురం గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డికి హైదరాబాదులోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో ఏర్పాటు చేసిన నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నేషనల్ ఉత్తమ సర్పంచ్ 2026 అవార్డు పురస్కారం కొప్పుల వెంకట్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ వారు మాట్లాడుతూ వెంకట్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి సామాజిక కార్యక్రమాలను రాజకీయంగా కాకుండా తన వ్యక్తిగతంగా జిల్లాని తన సొంత మండలాన్ని గ్రామాన్ని అభివృద్ధి పదంలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు వచ్చి ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు నా సొంత ఊరికి నా సొంత మండలానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే ముందుకు వచ్చానని నా గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవి బాధ్యతలు అప్పజెప్పారు. కానీ నేను పదవి కోసం కాదు గ్రామాన్ని మండలాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో వచ్చానని, నేను చేసిన సేవలే ఈ అవార్డు తీసుకు వచ్చాయని సంతోషంగా తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో రూ.50 లక్షలతో గుడి నిర్మిస్తున్నానని గ్రామంలో వంతెన నిర్మాణాన్ని కోసం మంత్రిని కలిసి నిధులు మంజూరు చేయించామని త్వరలోనే వంతెన నిర్మాణం పూర్తి చేసి ఆరు గ్రామాల ప్రజల కల నెరవేరుస్తున్నామని అన్నారు. మోటకొండూరు మండలానికి స్వర్గపురి రథం అందజేశానని, అంతే కాకుండా గ్రామ ప్రజల కోసం వారి సాధక బాధకాలలో ముందుంటూ వారికి నా తోచిన సహాయ సహకారాలు అందిస్తూ నేను చేసిన సేవలను సామాజిక కార్యక్రమాలను గుర్తించి నేషనల్ ఉత్తమ సర్పంచ్ అవార్డు అందజేసిన నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లోనా సొంత మండలంతో పాటు జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సర్పంచ్ తన సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ సభ్యులు వెంకటరెడ్డి అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లాస్థాయి ఎన్నికలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లాస్థాయి ఎన్నికలు ఆదివారం నల్లగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలో జరిగాయి.ఈ ఎన్నికల్లో ప్రధాన అధికారిగా డాక్టర్ బి.వీరన్న బాధ్యతలు నిర్వహించగా ఎన్నికల్లో డా.కడారు సురేందర్ రెడ్డి ప్యానెల్ సభ్యులు జిల్లా బాధ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్‌జి కళాశా(అటానమస్) కు చెందిన నర్సింగు కోటయ్య, జిల్లా ప్రెసిడెంట్‌గా నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే ప్రవీణ్ రెడ్డి, జిల్లా కోశాధికారిగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలఈ రాంరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గెలుపొందిన జిల్లా బాధ్యులను టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. కె.సురేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోపి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెల్లి యాదయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజారామ్ అభినందించారు.

## అట్టహాసంగా 18వ ఈశా గ్రామోత్సవం వేడుకలు

### గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి, ఐక్యత పెంపు : జిల్లా అధికారి శేఖర్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** :ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18వ ఈశా గ్రామోత్సవం వేడుకలు పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అట్టహాసంగా జరిగాయి. జూలై 26న నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్రామీణాభివృద్ధికి నాణ్యమైన నేల, గాలి, నీరు ఎంత ముఖ్యమో, అలాగే గ్రామాల్లో ఆరోగ్యం, ఐక్యతను పెంపొందించడంలో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ సైదులు, కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్‌లు ఉన్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి

### విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖపై ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక దృష్టి సారించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలోని విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసనకు దిగిన విద్యార్థులకు మద్దతుగా నిలవడం శుభసూచకమే అయినప్పటికీ, ఇక్కడి విద్యార్థుల బాధలను ముఖ్యమంత్రి పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయకపోతే మరో జెన్ జీ ఉద్యమం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాహుల్ గాంధీ విషయం పక్కన పెట్టి, మొదట మంత్రి వర్గంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, సంజన, పోయిన జయమ్మ, ఎస్పీ నాయుడు, దోనేటి శేఖర్, గుండెపురి సత్యనారాయణ, నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రి దేవాలయాలను సందర్శించిన కేంద్ర కమిటీ సభ్యులు



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ కేంద్ర కమిటీ సభ్యులు మణికొండ వేదకుమార్ ఆదివారం నల్లగొండ జిల్లా సభ్యులు పెద్దిరెడ్డి గణేష్‌తో కలిసి మండలంలోని పిల్లలమర్రి దేవాలయాలను సందర్శించారు. పిల్లలమర్రి గ్రామంలోని దాదాపు వెయ్యి సంవత్సరాల పురాతన దేవాలయాలు ఎరుకేశ్వర ఆలయం, త్రికూటేశ్వర ఆలయాలు అక్కడ ఉన్న చారిత్రిక ఆనవాళ్లు, శాసనాలను పరిశీలించారు. పెద్దిరెడ్డి గణేష్ అందించిన చరిత్ర వివరాలను అక్కడున్న శిల్ప సంపదతో సరిపోల్చి ముగ్ధులయ్యారు. త్వరలో పిల్లలమర్రి దేవాలయాల గురించి ఒక డాక్యుమెంటరీ ఫిల్మ్ నిర్మించి ఢిల్లీ సంస్థకు అందిస్తామన్నారు. తద్వారా కేంద్ర, రాష్ట్ర ఆర్కియాలజి డిపార్ట్‌మెంట్ ద్వారా నిధులు సాధించి ఇటువంటి గొప్ప జాతీయ సంపదలను కాపాడి ముందు తరాలకు అందించవచ్చన్నారు.

## సేవే నా లక్ష్యం, అభివృద్ధి నా ధ్యేయం

### జాతీయ ఉత్తమ అవార్డు అందుకున్న సర్పంచ్ నరసింహ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** సేవే నా లక్ష్యం, అభివృద్ధి నా ధ్యేయం అని మండలం రాం రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లప్పంగి నరసింహ అన్నారు. ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ అవార్డు 2026 అందుకోవడం తన జీవితంలో చిరస్మరణీయ ఘట్టమని ఆయన పేర్కొన్నారు. ఈ అవార్డు వ్యక్తిగతంగా తనకు ఇచ్చిన గౌరవం మాత్రమే కాదని, రాంరెడ్డిపల్లి గ్రామ ప్రజల విశ్వాసానికి దక్కిన గుర్తింపు అని అన్నారు. ప్రతి అడుగులో తనను ప్రోత్సహించిన గ్రామ ప్రజలకు, పంచాయతీ సభ్యులకు, అధికారులకు,స్నేహితులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మరింత అంకిత భావంతో పని చేస్తానని ఆయన తెలిపారు.

## కూసుకుంట్ల మాటలు హాస్యాస్పదం

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి

**ప్రజాపక్షం/చండూరు :** కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నీవు ఎప్పటికైన మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోతావే తప్ప జీవితంలో మళ్లీ ఎమ్మెల్యేగా గెలువలేవు, కూసుకుంట్ల నీ మాటలు వింటుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన చండూరులో మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి నీది కాదని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పదవి ఉన్న లేకున్న ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుంటు ఆపద వచ్చిందంటే నేనున్నానంటూ పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించే గొప్ప నాయడని అన్నారు. పార్టీలకు అతీతంగా అందరికి ఆర్థిక సహాయం చేసే గొప్ప మనస్సున్న నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలను గురించి వారి స్థాయిని బట్టి ప్రజాప్రతినిధులుగా, పార్టీ పదవులు ఇచ్చి గౌరవించిన నేత రాజగోపాల్‌రెడ్డిది అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి పార్టీ పదవులు అమ్ముకొని కార్యకర్తలను మోసం చేసిన ఘనత నీదికాదా ప్రభాకర్‌రెడ్డి అని ప్రశ్నించారు. ఉద్యమకారులను మోసం చేసి ఇరత పార్టీల నుండి వచ్చిన వారికి పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇచ్చి సొంత పార్టీ కార్యకర్తలను ,నాయకులను మోసం చేసిన సంగతి మర్చిపోయావా అని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి నిన్ను ఎప్పుడో నియోజకవర్గం ప్రజలు మర్చిపోయారని అన్నారు.

## ఆరుబయట మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** ఆరుబయట నిబంధనలకు విరుద్ధంగా మాంసం విక్రయాలు జరిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మునిసిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవితేజ హెచ్చరించారు. మునిసిపల్ కమిషనర్ శ్రీజారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని పలు కాలనీలలో వీధుల వెంట ఉన్న మాంసం విక్రయ వ్యాపారులను కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపౌరుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని నాణ్యత, శుచి, శుభ్రతతో కూడిన మాంసాన్ని మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు. పురపాలక ఆరోగ్య విభాగపు నిపుణులు నిర్దేశించిన నిబంధనలు, విధానాలను ప్రతీ వ్యాపారీ విధిగా అవలంబించాలన్నారు. మునిసిపల్ స్లాటర్ హౌస్‌లోనే మేకలు, గొర్రెలను వధించి, ఆ తర్వాతే మాంసం విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ జవాన్లు నాగరాజు, నాగేందర్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు అండగా మహేష్

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని తుర్కలషాపురం, పాచిళ్ళ, రామారం, పెద్దపడిశాల గ్రామాలలో ఆదివారం మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా బహుజన సంస్కృతి ప్రతీక అయిన డప్పు కళను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో గ్రామాలలోని డబ్బు కళకారులకు తన వంతు సహకారంగా డప్పులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో పాటు సామాజిక, సాంస్కృతిక విలువలను పరిరక్షించేందుకు మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని తెలిపారు. అనంతరం మబ్బు ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్‌ను శ్రీ సర్వేజన మల్టీ స్పెషాలిటి హాస్పటల్ ఎండి బడక సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గణేష్, ఉప సర్పంచ్ మచ్చగిరి, గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీత వృత్తికి రక్షణ కల్పించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గౌడ్ వృత్తికి రక్షణ కల్పించి, గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరుశురాం కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గౌడ్ కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గీత కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించే చర్యలు చేపట్టాలన్నారు. తాటిచెట్లపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడిన గీత కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు, ఆర్థిక సహాయం అందించాలని, గీత కార్మికులకు గృహ స్థలాలు, ఇళ్ల వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కుర్ర పరుశరామ్ గౌడ్, పులుసు వెంకన్న గౌడ్, నాయకులు గూడాల రాజేష్ గౌడ్, కర్బూజా తిరుపతి గౌడ్, జూలం అంజయ్య గౌడ్, తాళ్లపల్లి సంధ్య గౌడ్, తందరపల్లి రాము గౌడ్, బైరు శ్రీనివాస్ గౌడ్, గిలకత్తుల నాగమణి గౌడ్ పాల్గొన్నారు.

## పరిమితికి మించి వైద్యం చేయొద్దు

**ప్రజాపక్షం/మునగాల:** గ్రామీణ వైద్యులు పరిమితికి మంచి వైద్యం చేయరాదని అర్ఎంపిల సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతగాని రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పబ్లిక్ స్కూల్‌లో జరిగిన రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిమితికి మంచి వైద్యం చేయకూడదని రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, రాబోయే సీజన్ వ్యాధులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, అర్ధాంతరంగా ఆగిపోయి పారామెడికల్ ట్రైనింగ్ క్లాసులు మొదలు పెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపిల సంఘం అధ్యక్షులు శ్రీశైలం, ఎస్‌పి వెంకటప్పయ్య, ఉపేంద్రచారి, అనిల్‌కుమార్, ఆదినారాయణ, నర్సింహరావు, మండవ శ్రీనివాసగౌడ్, జానిపాషా పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయించడంలో ఎమ్మెల్యే విఫలం



**ప్రజాపక్షం/చండూరుః** మునుగోడు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించడంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పూర్తిగా విఫలం చెందాడని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా మునుగోడులో గెలిచిన అధికార కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమి లేదని విమర్శించారు. ఎమ్మెల్యేగా అంగుఆర్బాటాలే తప్ప అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు. తన నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పక్కన పెట్టి ఇతర నియోజకవర్గాల అంశాలపై మాట్లాడటం కంటే మునుగోడు ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు.మునుగోడు నియోజకవర్గానికి అత్యంత కీలకమైన శివన్న గూడెం ప్రాజెక్టుకు డిండి ప్రాజెక్టు నుంచి నీటి కేటాయింపుపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు సీఎంను కలిసి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చారని , అదే విధంగా మునుగోడు , దేవరకొండ నియోజవర్గాలకు సాగునీరు అందించే పెండింగ్ ప్రజెక్టులను పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందిచాలనే చొరువ ఈ నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఎందుకు లేదని అన్నారు. ప్రాజెక్టులలో భూమి కోల్పోతున్న భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోకల వెంకన్న,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసుధన్ రావు, మండల పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, మండల యువజనఅధ్యక్షుడు ఉజ్జిని అనిల్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోని వెంకన్న గౌడ్, నాయకులు తేలుకుంట్ల చంద్రశేఖర్ , సామ యాదవరెడ్డి , నకిరెకంటి రామలింగం , మహహ్మద్ గౌస్, సువర్ణ , ఈలేటి యాదయ్య , నర్సిరెడ్డి, దశరథ , ఇరిగి రామన్న , శంకర్, ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాస్తారోకోను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ః సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకై జూలై 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే భారీ రాస్తారోకోకు అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, జిల్లా ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సంయుక్త సమావేశంలో వారు మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రం జాతీయ రహదారి 65పై ఉన్న ప్రధాన వాణిజ్య పట్టణమని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే ప్రజలకు కీలక రవాణా కేంద్రంగా నిలిచిందన్నారు. వరి, పత్తి, ఎర్ర మిరప, జొన్న వంటి పంటల ఉత్పత్తి, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు, విద్యా, పారిశ్రామిక సంస్థలతో సూర్యాపేట ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. గసూర్యాపేట జిల్లాలో గత 20 సంవత్సరాలుగా రైల్వే మార్గం కోసం పోరాటాలు కొనసాగుతున్నాయని అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రాకుంటే సూర్యాపేట జిల్లా అందకారంలోకి నెట్టబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకై ఈనెల 27న అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలందరితో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రజానీకం, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులను, రాజకీయ పార్టీలను కలిసి చౌటుప్పల్ నుండి కోదాడ వరకు ఉద్యమాన్ని ఉదృతం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పెద్దిరెడ్డి రాజా, తండు శ్రీనివాస్ యాదవ్, ఊర రామ్మూర్తి యాదవ్, చల్లమల్ల నరసింహ, కొత్తపల్లి శివకుమార్, మట్టిపల్లి సైదులు, కునుకుంట్ల సైదులు, గట్ల రమాశంకర్, సతీష్, బూర వెంకటేశ్వర్లు, రమణాచారి పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పిఆర్‌టియు టిఎస్ నేరేడుచర్ల మండల సర్వసభ్య సమావేశం అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన నూతన కార్యవర్గఎన్నికలలో అధ్యక్షులుగా మూలగుండ్ల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాతంగి సైదులు, అసోసియేట్ అధ్యక్షులుగా రవికుమార్, విజయ్, ఉపాధ్యక్షులుగా సైదయ్య, జ్యోతి, కార్యదర్శులుగా చారయ్య, సైదిరెడ్డి, కవిత, శిరిష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, తీగల నరేష్, రాష్ట్ర అడిట్ కమిటి వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల విద్యాధికారులు ఎం.బాలునాయక్, ఈ కాటయ్య, గెటిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి. సత్యనారాయణరెడ్డి, బట్టు మధు, జిల్లా గౌరవఅధ్యక్షులు కొణతం వెంకటరెడ్డి, మామిళ్ల శ్రీనివాసరెడ్డి, కందిమళ్ల సైదులు, దీప్లా నాయక్, డి.శ్రీనివాస్, చందమల్ల వెంకన్న, ఆర్. సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి




**ప్రజాపక్షం/అనంతగిరి:** వరికి ప్రత్యామ్నయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గొండ్రియాల రెవిన్యూ గ్రామంలో టీజీ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా తన వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్ధికంగా అభివృద్ధి చెందవచ్చునని అన్నారు. కోదాడ డివిజన్ ఉద్యానఅధికారి పి.అనిత మాటాడారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి 4200 రూపాయల చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సహకంగా డబ్బులు ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు, టిజి అయిల్ ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ మహార్షి, ఫీల్డ్ ఆఫీసర్ భవిష్య, రైతులు నారాయణరెడ్డి, సింగారెడ్డి అప్పిరెడ్డి, బొలిశెట్టి నాగేంద్ర బాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కుమ్మరి వృత్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** కుమ్మరి వృత్తి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, కుమ్మరి కుటుంబాలకు అండగా నిలువాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి మల్కాజిగిరి దయానంద కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుమ్మరి సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సూర్యాపేట జిల్లా హడక్ కమిటి జిల్లా కన్వీనర్‌గా సలిగంటి శ్రీనివాస్, కోకన్వీనర్లుగా మాసంపల్లి సైదులు, ఒడిషా రామారావు, కంభంపాటి మధు, మారపాక రాములను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంప్రదాయ కుమ్మరి వృత్తిని పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. మట్టి కళాకారులకు ఆర్థిక సహాయం, ఆధునిక పరికరాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కుమ్మరి వృత్తిదారుల సంక్షేమం కోసం సంఘం ఐక్యంగా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత

**ప్రజాపక్షం/తుంగతుర్తి ః** మండల కేంద్రానికి చెందిన కత్తుల వెంకన్న సతీమణి నవ్య ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నల్లబెల్లి వెంకటేష్, బొంకూరి రాంబాబు, పోలేపల్లి కిరణ్, దుర్సోజు శివకుమార్, అంబేద్కర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కొండగడుపుల ప్రశాంత్, కత్తుల నరేందర్, కత్తుల నవీన్, మల్లెపాక అజిత్, బంగారు మనోజ్ పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలి

**ప్రజాపక్షం/పాలకవీడు:** తలా తోకాలేని ఆర్థం పర్థంలేని యూరియా యాప్‌ను వెంటనే రద్దుచేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన పాలకవీడు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, జిల్లా కమిటి సభ్యులు కత్తి శ్రీనివాసరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా యూరియా యాప్‌ను తయారు చేసి రైతులను యూరియా కోసం ముప్పతిప్పలు పెట్టి మూడుచర్ల నీళ్లు తాపించిన ఘనత వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకే దక్కిందని ఇప్పటికేరైతు బరోసా విషయంలో ప్రభుత్వం ఆపకీర్తి మూటకట్టుకుంటున్నదని ఒక్క ఎకరాకు నిధులు విడుదల చేయడం మరో నెల రోజుల తర్వాత మరొక ఎకరానికి నిధులు విడుదల చేయడం చేస్తుంటే ప్రభుత్వం ముక్కుతూ ములుగుతూ కాలం వెళ్లబుచ్చుతున్న విషయం తెలిసిపోయిందన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము:** నేరేడుగొమ్ము మండల పరిధిలోని పెద్దమునగల్ గ్రామంలో కొలువైన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ తుల్జ్యా భవాని అమ్మవారి ఆలయాన్ని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి తండా పెద్దలు ప్రజలు ఆలయ శిఖర కలశానికి బంగారు తాపడానికి కృషి చేయాలని కొరగా రమేష్‌నాయక్ శిఖర కలశానికి బంగారు తాపడం చేయిస్తానని తెలిపారు. అనంతరం రమేష్‌నాయక్‌ను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పూజారిజీవన్‌కుమార్, సర్పంచ్ కేతావత్ రవీందర్, జబ్బార్‌నాయక్, బోడానాయక్, నరేష్, ధరంసింగ్, రామకృష్ణ, మహేష్, డాకు, జగన్ తండా ప్రజలు పాల్గొన్నారు.

## మబ్బు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అంబాల గ్రామానికి చెందిన దేశపాక అశోక్ పాముకాటుకు గురై మరణించగా, వంగాల గ్రామానికి చెందిన తోట్ల స్వామి యాదవ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఆదివారం మృతుల కుటుంబాలను మానవ సేవే మాధవ సేవా అనే నినాధంతో ముందుకు వెళుతున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ. 5016లను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ నర్సింహా, వార్డు సభ్యులు సోమనర్సయ్య, సోమన్న, రమేష్, సురేష్, పాల్గొన్నారు.

## కిన్నెర పిచ్చమ్మ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/నడిగూడెం:** కిన్నెర పిచ్చమ్మ మృతి బాధకరమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో మాజీ జడ్పిటిసి, మాజీ సర్పంచ్ కిన్నెర పిచ్చయ్య తల్లి పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచులు కేశగాని సరిత లక్ష్మణ్, దున్న శ్రీనివాస్, కంభంపాటి సరిత చైతన్య, పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, ఏపూరిసుధీర్‌కుమార్, వీరబాబు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు (మిని ట్యాంక్ బండ్) దగ్గర వాకర్స్‌తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట వంటి ప్రధాన వాణిజ్య, విద్య, పారిశ్రామిక కేంద్రానికి బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ నుంచి తొలగించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా సూర్యాపేటకు రైల్వే సౌకర్యం వస్తుందని చెబుతున్నప్పటికి ఇప్పటికి ఆ కల నెరవేరలేదన్నారు. తాజాగా ప్రతిపాదిత మూడో అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను పక్కన పెట్టడం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను దెబ్బతీసిందన్నారు. ఈ డిమాండ్ సాధన కోసం దశలవారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ నెల 27న జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ వద్ద జరిగే రాస్తారోకోలో సూర్యాపేట ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి, మట్టిపల్లి సైదులు, డాక్టర్ రమేష్ చంద్ర, భయ్యా మల్లికార్జున్ యాదవ్, మండలరెడ్డి వెంకట్‌రెడ్డి, షేక్ జహంగీర్ పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్ హామీ



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని మోదుబావిగూడెం ఉప్పలపహాడ్ కప్రాయిపల్లి బి.టి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇచ్చినట్లు ఉప్పలపహాడ్ సర్పంచ్ చిన్నం బీరప్ప తెలిపారు. హైదరాబాద్ బాంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను కలిసి బీటీ రోడ్డు నిర్మాణానికి వినతి పత్రం అందజేయగా బీటీ రోడ్డుకు అనుమతించినట్లు తెలిపారు. గత కొంత కాలంగా ఈ రోడ్డు అధ్వానంగా ఉండటం వల్ల ఇరు గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపహాడ్ సర్పంచ్ చిన్నం బీరప్ప, మోదుబావిగూడెం మాజీ సర్పంచ్ కోల రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల నరేందర్, యూత్ అధ్యక్షులు కవిడే సందీప్, బబ్బూరి అనిల్, వంగల సుధాకర్, కవిడే మల్లేష్, కవిడే సురేష్, కవిడే నర్సింహా, ఉమేష్ చారి, బండ నరేందర్, గంధమాల అయోధ్య,లోడి శ్రీకాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మల్లఖంబ్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్‌గా డా. ఉజ్జిని మంజుల




**తెలంగాణ ప్రజాపక్షం/చౌటుప్పల్ :** తెలంగాణ మల్లఖంబ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా చౌటుప్పల్ లోని ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో తెలంగాణ మల్లఖంబ్ అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులు ఆమెను వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర చీఫ్ పాటర్న్‌గా ట్రినిటీ పాఠశాల చైర్మన్ విబి కృష్ణారావును ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ముఖేష్ దేశ్ముఖ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మల్లఖంబ్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# వజ్ర మిల్లుపై దాడులు రాజకీయ కుట్ర

### వట్టె జానయ్య యాదవ్ బిసిలను ఏకం చేస్తున్నారనే కక్షతోనే ప్రభుత్వం వేధింపులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్‌పి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ వజ్ర మిల్లుపై దాడులు రాజకీయ కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్ధేశపూర్వకంగా విజిలెన్స్ దాడులు చేయిస్తోందని టిఆర్‌పి జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య తీవ్రంగా ఖండించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టిఆర్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక అడిషనల్ కలెక్టర్‌కు సైతం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే విజిలెన్స్ అధికారులు ఈ దాడులు నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు. గత మూడు రోజులుగా పత్రికల్లో, సోషల్ మీడియాలో వట్టె జానయ్య యాదవ్‌పై వస్తున్న రూ.69 కోట్ల ధాన్యం స్కామ్ ఆరోపణలు ముమ్మాటికి అవాస్తవమని స్పష్టం చేశారు. రూ. 69 కోట్లు స్కాం అయిందని చెప్తున్న ప్రభుత్వం ఆ ధాన్యాన్ని కళ్లారా చూపించేంత వరకు కూడా ఆగలేకపోతుందని వారు మండిపడ్డారు. వజ్ర రైస్ మిల్లులో అన్యాయం జరిగిందని, వడ్లు, బియ్యం అమ్ముకున్నారంటూ పెట్టిన కేసులు, చేస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పారు. చట్టాన్ని గౌరవించడమే కాకుండా, కార్యకర్తలకు సైతం చట్ట పరిధిలోనే పనిచేయాలని సూచించే వ్యక్తి వట్టె జానయ్య యాదవ్ అని, ఆయన తప్పించుకుని తిరుగుతున్నారనడం కేవలం దుష్ప్రచారమేనని కొట్టిపారేశారు. బిసిల ఐక్యతను చూసి ఓర్వలేకే...

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మధ్య ఉంటూ, ప్రత్యేకించి బిసి సామాజిక వర్గాలను ఏకం చేయడంలో వట్టె జానయ్య యాదవ్ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలను చైతన్యపరుస్తున్నారనే భయంతోనే అధికార పార్టీ ఈ దాడులకు తెగబడిందని వారు ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు అంతర్గతంగా కుట్ర పన్ని, అధికార పార్టీతో చేతులు కలిపి ఈ దాడులు చేయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా క్షేత్రంలో ఉన్న ఒక కీలక నేతపై జరుగుతున్న ఈ రాజకీయ కక్ష సాధింపు చర్యలను ప్రజలందరూ గమనిస్తున్నారని, త్వరలోనే వీటికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కోనె మంజుల గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ ద్వారా గ్రామాల్లో చెరువులు నింపాలి

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** వారం రోజుల్లో నాగార్జునసాగర్ ద్వారా నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో చెరువులు నింపాలని లేని పక్షంలో నిరాహార దీక్ష చేస్తామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. ఆదివారం మండలంలోని గణపవరం స్టేజి వద్ద నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నిరసనకు మద్ధతు తెలిపి మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సాగర్ నీళ్ళను ఖమ్మం జిల్లాకు తరలించుకుపోతున్నారని ఆరోపించారు. దీనికి జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఎల్నినో ప్రభావంతో గ్రామాల్లో తాగునీటి సమస్య వెంటాడుతుందని ఇప్పటికైనా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణపవరం మాజీ సర్పంచ్ పొట్ట కిరణ్, కాపుగల్లు సర్పంచ్ అప్పారావు, గోపి, నరేష్, రైతులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు ఆకుకూరల పంపిణీ



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్‌లో సుమన్ షోటో కాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రతి వారం ఇచ్చే ప్రోత్సాహకాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను బట్టి బహుమతులు అందించే క్రమంలో ఈ వారం వంద మంది కరాటే విద్యార్థినీ విద్యార్థులకు గోంగూర, ఆకుకూరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జననేత్రి ఫౌండేషన్ అధినేత డాక్టర్ మునీర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అనేక సంఘటనలను దృష్టిలో ఉంచుకుని మిర్యాలగూడ, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రతి ఇంటి నుంచి బాబు లేదా పాప తప్పనిసరిగా కరాటే శిక్షణ తీసుకోవాలని సూచించారు. మాస్టర్ బండావత్ రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి కరాటేనే నమ్ముకుని వందలాది అవార్డులు సాధించానని, మిర్యాలగూడలో పెద్ద దోజో ఏర్పాటు చేసి ప్రతి వారం పిల్లలకు పండ్లు, కూరగాయలు అందించడం భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా ఇక్కడ జరుగుతోందన్నారు. ఈ ప్రోత్సాహక పంపిణీ కార్యక్రమంలో జననేత్రి ఫౌండేషన్ అధినేత డాక్టర్ మునీర్, అకాడమీ చీఫ్ మాస్టర్ బూడిద సైదులు, 5వ వార్డు కౌన్సిలర్ లావూరి అరుణ సుధాకర్, మాస్టర్ బండావత్ రామకృష్ణ నాయక్, ప్రవళిక, అజయ్, కిషోర్, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు

## వీడియోగ్రాఫర్ కుటుంబానికి చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి ఫోటో & వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం భూదాన్ పోచంపల్లిలో ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా యాదాద్రి జిల్లా రామన్నపేట మండలానికి చెందిన నకిరేకంటే మహేష్ ఇటీవలే మృతి చెందగా వారు 10 రూపాయల భరోసా, మరియు 100 రూపాయల భరోసాలో ఉన్నందున వారి కుటుంబానికి రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ మరియు రాష్ట్ర కమిటీ వారి చేతుల మీద కుటుంభ సభ్యులకు నాలుగు లక్షల పదివేల రూ. చెక్కును అందజేశారు.

## శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో వెలసిన శ్రీ సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో 16 రోజుల పండుగను ఆదివారం భక్తులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి, అమ్మవారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, శోభయమానంగా పూజలు జరిపారు. అనంతరం స్వామి వార్లకు సాంప్రదాయబద్ధంగా పాలపొంగళ్లను నైవేద్యంగా సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుడుపూరి గోపయ్య, వైస్ చైర్మన్ గుండు రాంబాబు, పెద్దగౌడ గుండు వెంకన్న, తుమ్మల గురవయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. 2001 02 సంవత్సరంలో చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం ఉన్నత పాఠశాలలో దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన రావుల శ్రీశైలం తరగతి చదివాడు. ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. తమతో చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని పూర్వ స్నేహితులు ఆదివారం బాధితుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.1.10 లక్షల రూపాయల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పన్నాల రాజిరెడ్డి, జూపల్లి స్వామి, బొమ్మ మల్లేశం, యాదయ్య, రామకృష్ణ, జోష్న, బాలమణి, రవి, మురళి, రమేష్, రజనీకాంత్, నరేందర్ రెడ్డి, బొమ్మ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఐక్యతకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/మధిర:** మధిర పట్టణంలోని బోడేపూడి భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ, మండల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన శిక్షణలో మతం, మతోన్మాదం సమాజంపై చూపుతున్న ప్రభావాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో పాపినేని రామ నరసయ్య మతం–మతోన్మాదం అంశంపై బోధిస్తూ మతోన్మాద శక్తుల కుట్రలను ప్రజలకు వివరించి సామాజిక ఐక్యతను కాపాడేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

## అంబేద్కర్ జ్ఞానమాల ద్వారా ప్రజా చైతన్యం రావాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** అంబేద్కర్ జ్ఞానమాల ద్వారా ప్రజా చైతన్యం రావాలని కొండమడుగు గ్రామపంచాయతీ కారోబార్ నాంపల్లి భాస్కర్ అన్నారు. ఆదివారము కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే 57వ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విదానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి ఈ జ్ఞనమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని నేటీ యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. అంబేద్కర్ తన యొక్క జ్ఞానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారు అన్నారు. నేటి యువత మహనీయుల అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ప్రజలందరూ ఈ జ్ఞానమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డ్ సభ్యులు కాడిగళ్ల బాబురావు, వార్డ్ సభ్యులు బొడ్డు రజిత భాస్కర్, మాజీ సర్పంచ్ శివగళ్ల ఇస్తరి, భూషపాక మల్లేష్, ఎమ్మార్పీఎసగ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగ స్వామి, మంద పెంటయ్య, పంజాల రమేష్, పంజాల శ్రీనివాస్ , బొడ్డు శివ బాబు, కొమ్ము భాస్కర్, ఏర్పుల సుక్కయ్య, చిలకగూడెం బాలరాజు, ఎండి మున్న, బండమీది పాండు, శివగళ్ళ శివ, దొడ్డి శీను, బిక్షపతి, శంకర్, నవదీప్, ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## వానదేవుని కరుణ కోసం జలాభిషేకాలు



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని చింత్రియాల గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి గ్రామం సుభిక్షంగా ఉండాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులందరూ కలిసి ఆదివారం గ్రామంలో వినూత్నంగా వానదేవునికి పూజలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయం నుండి బొడ్రాయి వరకు మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో జలబిందెలతో ర్యాలీగా తరలివచ్చారు. కరువు కాటకాలు పోయి వానలు పడాలని ప్రార్థిస్తూ, ఒక్కొక్కరు ఐదు బిందెల చొప్పున, ఐదుసార్లు నీటిని తీసుకు వచ్చి బొడ్రాయికి అత్యంత భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేశారు. గ్రామానికి ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని ఈ సందర్భంగా వాన దేవుడిని వేడుకున్నారు. ఈ విశేష పూజా కార్యక్రమంలో సర్పంచ్ సకినాల తిరుపతిరావు, ఉప సర్పంచ్ బొమ్మిరెడ్డి సీతమ్మ శివారెడ్డి, పెద్దకాపు తవణం తిరుపతి రెడ్డి, వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ ఎర్రగొర్ల పకీరయ్య పాల్గొన్నారు. గ్రామ పురోహితులు ఇనుపకుతికల ఆంజనేయ శాస్త్రి, కొడవటిగంటి లింగేశ్వర రావు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, పురుషులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జలాభిషేకం చేశారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం





**ప్రజాపక్షం/నడిగూడెం:** ప్రెస్‌క్లబ్ నూత కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నడిగూడెం సర్పంచ్, మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్ నూతన కార్యవర్గంతో కలిసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక విలువలను పెంపోందించేలా పాత్రికేయులు పనిచేయాలన్నారు. సమస్యలను వెలికితీసి పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో పత్రిక రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అందుకు అనుగుణంగా పనిచేస్తూ పత్రిక విలువలను పెంపోందించాలన్నారు. నూతన ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ప్రజాప్రతినిధులకు, నాయకులకు సహకరిస్తూ సమస్యలను ప్రతిబింబించేలా వార్తలు రాయలన్నారు. వార్తల కోసం పోటీ పడాలని సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు పత్రికల ద్వారా అందరికి తెలియపర్చాలన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు లింగయ్య, బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా కుంచం ఉపేందర్; కోశాధికారిగా షేక్ మహ్మద్ రఫీ, సహాయ కార్యదర్శిగా ఏనుగుల వంశీ, ప్రచార కార్యదర్శి నెమ్మాది రమేష్, గౌరవ అధ్యక్షులుగా మొలుగురి గోపి, గౌరవ సలహాదారులుగా కట్టెకోట గోవింద్ ప్రమాణ స్వీకారం చేశారు. పలు పార్టీ నాయకులు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల వీరాంజనేయులు, బెల్లంకొండ సత్యనారాయణ, బండారు వీరబాబు, గుండు నాగేశ్వరరావు, జలీల్, లాల్ బేగ్, బృందావనపురం సర్పంచ్ కంభంపాటి సరితచైతన్య, ఏపూరి సుధీర్ పాల్గొన్నారు.

## బిజెపి కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్‌గా సురేష్ ఏకగ్రీవం



**ప్రజాపక్షం/చౌటుప్పల్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ శాఖ కమిటీ సమావేశం ఆదివారం పార్టీ కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. మున్సిపల్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడడానికి, పరిష్కారం కోసం ఫ్లోర్ లీడర్ చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు దూడల భిక్షం గౌడ్, సీనియర్ నాయకులు రమణ శంకర్, కౌన్సిలర్లు ఆలే శ్రీలత చిరంజీవి, పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, పార్టీ నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం, బుచ్చయ్య, వెంకటేశం, వేణు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్గిల్ దివాస్

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కార్గిల్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి మాట్లాడుతూ 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత సైన్యం విజయం సాధించి, 527 మంది ప్రాణాలు త్యాగం చేసిన వీర జవాన్లను స్మరించుకుంటూ ప్రతి ఏటా జులై 26న కార్గిల్ దివాస్‌ను జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా వీర మరణం పొందిన జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, శాంసన్, భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, సురేష్, జగదీశ్వరాచారి, సైదులు, సంజీవ, రాజు, అభిరామ్, చరణ్, క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

## మునుగోడు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా సుదర్శన్



**ప్రజాపక్షం/మునుగోడు:** పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా చిలువేరు సుదర్శన్ ఎన్నికయ్యారు.ఆదివారం భక్త మార్కండేయ దేవాలయంలో జరిగిన కుల సంఘం సమావేశంలో చిలువేరు సుదర్శన్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన సుదర్శన్ మాట్లాడుతూ. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆపదలో ఉన్న ప్రతి చేనేత కుటుంబాన్ని ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం నాయకులు మిర్యాల వెంకన్న, చెరుపల్లి యాదగిరి, సింగం సత్తయ్య, సిలివేరు సత్తయ్య, మిర్యాల శ్రీనివాస్వాం, కొంగరి వేకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అబ్బూరి

**ప్రజాపక్షం/చింతకాని:** ఖమ్మం జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గా చింతకాని మండలం రాఘవాపురం ఉపసర్పంచ్ అబ్బూరి మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ నియామక పత్రాన్ని ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో అందజేశారు. మహేష్ నియామకం పట్ల సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిలా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జున్, కూచిపుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, మండలంలోని సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు వంగూరి రమేష్, కార్యదర్శి కూచిపుడి బుచ్చిబాబు, నాయకులు అంబటి శరత్, చిట్టిమోదు రాంబాబు పలు పార్టీల నాయకులు మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ భాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.